సమాజంలో కవులు, రచయితల పాత్ర కీలకం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌లో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, జనవరి 10 : సమాజంలో కవులు, రచయితల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్స్‌లో బుధవారం సీనియర్ జర్నలిస్టు, రచయిత మంగళారపు లక్ష్మణ్ రచించిన 'మాయని గాయాల నెత్తుటి చరిత్ర' అనే పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రపై పరిశోధనలు చేసి ఆ సమాచారాన్ని సమాజానికి అందించాల్సిన బాధ్యత రచయితలపై ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, భూపోరాటాలు, పీపుల్స్ వార్ ఉద్యమం, సామాజిక ఉద్యమాల గురించి ఈ తరానికి తెలియజేయాలన్నారు. కనుమరుగైన తెలంగాణ చరిత్ర పుస్తక రూపం దాల్చాలన్నారు. హుస్నాబాద్ చరిత్ర, ప్రాంత ఉద్యమాల గురించి ఒక డాక్యుమెంట్ తీసి ప్రజలు వీక్షించేలా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే రచనలు చేస్తూ ప్రజలను ఆలోచింపజేసే విధంగా కవులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్ చైర్‌పర్సన్ అనితారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కర్ర శ్రీహరి, సీనియర్ జర్నలిస్టు కొండా లక్ష్మణ్, ప్రముఖ కవి, రచయిత అన్నవరం దేవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిట్టల తిరుపతి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడుతున్న ఆర్వీలు

మెప్మా ఆర్వీల వేతనాలు పెంచాలని వినతి

హుస్నాబాద్, జనవరి 10 : ఏండ్ల తరబడి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేస్తున్న తమ వేతనాలను పెంచాలని కోరుతూ హుస్నాబాద్ పట్టణానికి చెందిన మెప్మా ఆర్వీలు బుధవారం హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్వీలు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్వీలకు ప్రస్తుతం నెలకు రూ.4 వేల వేతనం ఇస్తున్నదని, అది సరిపోయే పరిస్థితులు లేనందున రూ.18 వేల వేతనం ఇచ్చేలా కృషి చేయాలని మంత్రికి విన్నవించామన్నారు. కార్యక్రమంలో ఆర్వీల సంఘం నాయకులు గుర్రాల పద్మ, జగదీశ్వరి, శారద, పరకాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో గంజాయి స్వాధీనం

స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలతో పోలీసులు

కోహెడ, జనవరి 10 : మండలంలోని బస్వాపూర్ గ్రామ పరిధిలోని చంద్రనాయక్ తండాలో బుధవారం ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. తండాలోని బానోతు కోమలి ఇంటి ఆవరణలో 26 గంజాయి మొక్కలతోపాటు 240 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కోమలి మనుమడు బానోతు గణేశ్ పరారీలో ఉన్నాడని, ఇద్దరిపై కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్, టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీధర్ తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

గజ్వేల్, జనవరి 10 : ఆర్టీసీ డిపో పరిధిలో నేడు (గురువారం) ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎం సురేఖ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు తమ సలహాలు, సూచనల తెలియజేసేందుకు 9959 226270 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాజీ జడ్పీటీసీకి మాతృవియోగం

చేర్యాల, జనవరి 10 : మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు తల్లి లక్ష్మి(75) అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం అర్ధరాత్రి లక్ష్మి ఒక్కసారిగా అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే దవాఖానకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితోపాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్, అధికారులు, వివిధ పార్టీల నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

చేర్యాలలో ముస్త్యాల కిష్టయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 10 : పట్టణంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. కొమురవెల్లి మల్లన్న ఆలయ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముస్త్యాల కిష్టయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు తల్లి లక్ష్మి మృతి చెందడంతో ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఇన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఉర్సు

సిద్దిపేట టౌన్, జనవరి 10 : మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే సిద్దిపేట ముర్షద్ గడ్డ చిష్తి పీఠం ఉర్సే షరీఫ్ వేడుకలకు ముస్తాబైంది. ఈనెల 11 నుంచి 13 వరకు ఉత్సవాలకు దర్గా వేదిక కానున్నది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను బుధవారం ఆశ్రమ పీఠాధిపతి ఖాజామహమ్మద్ హకీం షరీఫ్ చిష్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సే షరీఫ్ 43వ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ వేడుకలకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారన్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు భక్తులకు అన్నదానం చేస్తామని తెలిపారు.

12న కార్యవర్గ ఎన్నికలు

సిద్దిపేట కమాన్, జనవరి 10 : అక్షరం.. ఆరోగ్యం.. ఆర్థికం అనే లక్ష్యంతో పనిచేస్తున్న స్వేరో నెట్‌వర్క్ జిల్లా ఎన్నికలు ఈనెల 12న సిద్దిపేటలో నిర్వహించనున్నట్లు స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా కో-ఆర్డినేటర్ ఉప్పలేటి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర సురేశ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని స్వేరో సభ్యత్వం కలిగిన ప్రతి సభ్యుడు ఈ ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. భావితరానికి జ్ఞానం అనే వెలుగును నింపేందుకు స్వేరో నెట్‌వర్క్ పని చేస్తున్నదని చెప్పారు. జిల్లాలో స్వేరో సభ్యత్వం తీసుకోని వారు ఎన్నికల తర్వాత సభ్యత్వం పొందే అవకాశం ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం 944178 5161, 9177591717 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు జాబ్ మేళా

చిన్నకోడూరు, జనవరి 10 : పెద్దకోడూరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నేడు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 8.30 గంటలకు కళాశాలలో ఇండుస్టాన్ కోకో కోలా బేవరేజెస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో మెకానికల్, ఎలక్ట్రికల్, మెకానిక్స్, మెకాట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ డిప్లమా పాస్ అయిన మహిళలు మాత్రమే పాల్గొనాలని చెప్పారు. 18 నుంచి 24 ఏండ్ల వయస్సు గలవారు అర్హులన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన వారికి ఏడాదికి రూ.3,50,000 వేతనం ఉందన్నారు. హైదరాబాద్‌లో గ్రీన్ ఫీల్డ్ ప్లానెట్‌లో ఉద్యోగం చేయాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 8919182007,8639029227 నంబర్లను సంప్రదించాలన్నారు.

నిబంధనలు పాటించాలి

గజ్వేల్, జనవరి 10 : ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ తిరుపతి సూచించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రజ్ఞాపూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇన్నారెడ్డి, ప్రిన్సిపాల్ విజయపాల్‌రెడ్డి, ఎస్సైలు పరశురాంరెడ్డి, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీహెచ్ఆర్ క్రికెట్ పోటీలు ప్రారంభం

నంగునూరు, జనవరి 10 : మండల కేంద్రమైన నంగునూరులో టీహెచ్ఆర్ క్రికెట్ పోటీలను బుధవారం మాజీ ఎంపీపీ జాపశ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజం అన్నారు. 20 ఏండ్ల నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు క్రీడాకారుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి రవీచంద్రకళ, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, నరేశ్, రాజు, రాము పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 10 : మండల పరిధిలోని బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు సంపత్, జానకీరామిరెడ్డి ఇటీవల బదిలీ అయ్యారు. బుధవారం బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడికెళ్లినా విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

చదువుతోపాటు యువత క్రీడల్లోనూ రాణించాలి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 10 : యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోశ్‌కుమార్ అన్నారు. బుధవారం మద్దూరు మండలం గాగిళ్లాపూర్‌లో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి క్రికెట్ క్రీడాపోటీలను సర్పంచ్ బొల్లు కృష్ణవేణీచంద్రమౌళితో కలిసి మేక సంతోశ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించడంతోపాటు మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఏంఎసీ డైరెక్టర్ మేక ఉమామహేశ్వర్, ఉపసర్పంచ్ మేక మాధవీగోపాల్, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దళిత పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

సిద్దిపేట టౌన్, జనవరి 10 : దళిత పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ కోర్ కమిటీ సభ్యుడు శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో పోరుగర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎన్నో ఏండ్లుగా గ్రామాలు, పట్టణాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళిత పారిశుధ్య కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. దళితుల సమస్యల పరిష్కార సాధన కోసం ఫిబ్రవరి 29న ఇందిరా పార్కు వద్ద పోరుగర్జన సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోరుగర్జనలో దళితులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎల్లం, వెంకటేశ్, రాజేందర్, కనకయ్య, పరశురాములు, ముత్తన్న, భూపతి, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

టెక్నాలజీతో సేవలు సులభతరం

అడిషనల్ డీసీపీ (అడ్మిన్) అందె శ్రీనివాసరావు

మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ (అడ్మిన్) అందె శ్రీనివాసరావు

సిద్దిపేట అర్బన్, జనవరి 10 : రాబోయే రోజుల్లో టెక్నాలజీతో పోలీసింగ్ మరింత ముందుకు వెళ్తుందని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) అందె శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సిద్దిపేట కమిషనరేట్‌లో అడ్వాన్స్ పిటీషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వర్షన్ సీసీటీఎన్ఎస్ 2.0 గురించి రిసెప్షన్ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ వర్షన్ 2.0 నూతన టెక్నాలజీతో కూడుకున్నదని ఒకసారి పిటీషన్ మేనేజ్‌మెంట్‌లో పిటీషన్ యొక్క వివరాలు పొందుపరిస్తే ఎఫ్ఐఆర్ నుంచి 7 ఇంటిగ్రేటెడ్ ఫార్మ్స్ వరకు సిస్టమ్ ఆటోమేటిక్‌గా జనరేట్ చేసుకుంటుందని దీని వల్ల పని భారం తగ్గి సమయం ఆదా అవుతుందన్నారు. కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారుల వరకు వర్షన్ 2.0 చాలా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధతో, క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేయాలని సూచించారు.

బీజేపీని గద్దె దించడమే లక్ష్యం

- రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న మోదీ విధానాలను ఎండగట్టాలి
- రాష్ట్ర ఖజానాతో సంబంధం లేకుండా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, జనవరి 10 : ప్రజాస్వామ్యాన్ని కనుమరుగు చేస్తూ దేశంలో లౌకిక వాదాన్ని దెబ్బతీస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని అనభేరి సిండిరెడ్డి అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా కూటమిలో తమ పార్టీ భాగస్వామిగా ఉన్నందున దేశవ్యాప్తంగా ఎంపీ సీట్ల సర్దుబాటుపై చర్చలు కొనసాగతున్నాయని తెలిపారు. బీజేపీ తిరోగమన విధానాలను ఎండగట్టడంతోపాటు రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న మోడీ విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు భారతదేశం నిలయమనే విషయం అందరికీ తెలుసన్నారు. వచ్చే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీపీఐ చెప్పిందే జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ఖజానాతో సంబంధం లేకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలోని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ఉద్యమకారుల అండదండలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ప్రతీకార చర్యలకు పాల్పడకుండా సమస్యల పరిష్కారం దిశగా ముందుకెళ్లాలని చెప్పారు. గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్ స్థితిగతులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడినట్లు చెప్పారు. ఏకంగా రూ.1.25 కోట్ల దరఖాస్తులు వచ్చాయంటే.. ప్రజా సమస్యలు ఎన్ని ఉన్నాయో అర్థమవుతుందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ నాయకులు ఎడల వనేశ్, మల్లారెడ్డి, జనార్దన్, కొమురయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలైన్ పనులను అడ్డుకున్న రైతులు

మాచాపూర్‌లో రైల్వేలైన్ పనులను అడ్డుకున్న రైతులు

చిన్నకోడూరు, జనవరి 10 : మండలంలోని మాచాపూర్‌లో రైల్వేలైన్ పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ 80 మంది రైతుల నుంచి 50 ఎకరాల భూమిని రైల్వేలైన్‌కు ఇచ్చామని తెలిపారు. పూర్తి స్థాయిలో సష్టపరిహారం చెల్లించకుండా పంటలను చెడగొట్టి పనులు చేపట్టడడం దారుణమన్నారు. రైల్వే అధికారులు అలైన్మెంట్ కన్నా అదనంగా మరో 15 మీటర్లు భూమిని తీసుకుంటున్నారని తెలిపారు. పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించిన తర్వాత అలైన్మెంట్ ప్రకారమే రైల్వేలైన్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రైతులు ఏలేటి రాజిరెడ్డి, సింగిరెడ్డి రంగారెడ్డి, పాపారెడ్డి, ఏలేటి చెన్నారెడ్డి, కర్రె రాజయ్య, భాస్కర్ రెడ్డి, సుంచు నర్సయ్య, గాజుల నర్సయ్య, రెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినీ రచయిత సురేందర్ పుట్టినరోజు వేడుకలు

హుస్నాబాద్ టౌన్ : సురేందర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న మిత్రమండలి సభ్యులు

హుస్నాబాద్ టౌన్, జనవరి 10 : సినీ గీత రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ పుట్టినరోజు వేడుకలను బుధవారం హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కవి ముక్కెర సంపత్ మాట్లాడుతూ ఎన్నో అద్భుతమైన పాటలు రాసిన గొప్ప రచయిత మిట్టపల్లి అని కొనియాడారు. కార్యక్రమంలో జనగామ వేణుగోపాల్‌రావు, బోనగిరి రజిత, గడిపె చిన్నబాలు, పొన్నాల వినోద్, కొలుగూరి అశోక్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు మాకొద్దు..

దుబ్బాకలో నిరసన తెలుపుతున్న బాధితులు

దుబ్బాక టౌన్, జనవరి 10 : రోడ్డు వెడల్పుతో తామంతా రోడ్డునపడాల్సి వస్తుందని, వెంటనే ఆ పనులు ఆపాలని బాధితులు డిమాండ్ చేశారు. ముస్తాబాద్ రోడ్డు వెడల్పులో భాగంగా సిబ్బంది కొలతలు తీసుకోవడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ముస్తాబాద్ రోడ్డులో రోడ్డు వెడల్పు పనులకు అధికారులు సిద్ధపడుతుండగా, రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న బాధితులంతా అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వాధికారులు రాకుండా కిందిస్థాయి సిబ్బంది వచ్చి కొలతలు వేయడమేంటని ప్రశ్నించారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా కొలతలు ఎందుకు తీసుకుంటున్నారని అన్నారు. తమకు న్యాయం జరిగే వరకు రోడ్డు వెడల్పు పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

విరాహత్ అలీని సన్మానిస్తున్న కమ్మరి శ్రీనివాస్‌చారి

రాయపోల్, జనవరి 10 : తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నూతన అధ్యక్షుడి ఎన్నికైనా ఖాజా విరాహత్ అలీని బుధవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మామిడి మోహన్‌రెడ్డి, బీజేపీ యువజన నాయకుడు రవీందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ యూనియన్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి,రాయపోల్ మాజీ సర్పంచ్ కమ్మరి శ్రీనివాస్‌చారి కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలం సైనికుడు విరాహత్‌అలీ జర్నలిస్టుగా 30 ఏండ్లుగా సేవాలు అందిస్తూ, వృత్తి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి,ప్రజా ఉద్యమాల్లో ఆయన పాల్గొని ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆయన చేపట్టిన ఉద్యమలను గుర్తు చేశారు.

యూత్ ఫెస్టివల్‌కు బంజేరుపల్లి యువకుడు

దుబ్బుల శివ

సిద్దిపేట, జనవరి 10 : జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్‌కు సిద్దిపేట నియోజకవర్గంలోని నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామానికి చెందిన దుబ్బుల శివ ఎంపికయ్యారు. ఈనెల 12 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే నేషనల్ లెవల్ జానపద పాటల పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున జానపద పాటల సోలో విభాగం పోటీలో పాల్గొననున్నారు. జనవరి 5,6 తేదీల్లో హైదరాబాద్‌లో శిల్పారామంలో జరిగిన రాష్ట్ర పోటీల్లో పాల్గొన్న దుబ్బుల శివ సిద్దిపేట జిల్లా తరపున పాల్గొని మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా శివను డీవైఎస్‌వో నాగేందర్ అభినందించారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్న ఉద్యానవనశాఖ అధికారులు

కొమురవెల్లి, జనవరి 10 : ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ పండరి సూచించారు. బుధవారం మండలంలోని ఐనాపూర్‌లో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగులో 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ ద్వారా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు ఎకరానికి సాగు ఖర్చు కోసం గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.2 వేలు ఉద్యానశాఖ ద్వారా రూ.2,200, మొత్తం రూ.4200 డబ్బులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి కీర్తన, ఏఈవో నాగరాజు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో ఎల్ఐసీ ఉద్యోగుల ధర్నా..

హుస్నాబాద్, జనవరి 10 : హుస్నాబాద్‌లోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట బుధవారం ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. భోజన విరామ సమయంలో ఎల్ఐసీ ఆఫీసర్స్ అండ్ ఉద్యోగుల జాయింట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో నాయకులు మాట్లాడుతూ వేతన సవరణ కోసం వెంటనే ఉద్యోగ సంఘాల నాయకులతో యాజమాన్యం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పెన్షన్ కోసం యాజమాన్యం కల్పిస్తున్న కాంట్రిబ్యూషన్‌ను 10 నుంచి 14 శాతానికి పెంచాలని, అన్ని క్యాడర్లలో వెంటనే రిక్రూట్‌మెంట్ చేపట్టాలన్నారు. బ్రాంచి మేనేజర్ కె. రవీందర్, క్లాస్‌వన్ ఆఫీసర్ బి.రవీందర్, సంఘం నాయకులు సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

రోటరీ క్లబ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్

అక్కన్నపేట : విద్యార్థినులకు అందించే సైకిళ్లను ప్రారంభిస్తున్న సర్పంచ్, రోటరీక్లబ్ సభ్యులు

అక్కన్నపేట, జనవరి 10 : సమాజ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రోటరీ క్లబ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ కోరారు. బుధవారం మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్సెస్సీ 1985-86 పూర్వ విద్యార్థులు, రోటరీ క్లబ్ అఫ్ హన్మకొండ సౌజన్యంతో అంతకపేట పాఠశాల విద్యార్థినులకు 31, కట్కూరు పాఠశాల విద్యార్థులకు 5, గోవర్ధనగిరి పాఠశాల విద్యార్థులకు 2 చొప్పున మొత్తం 38 మందికి సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఎంచుకొని ముందు